క్లుప్తంగా

ఎన్నికల హామీలు అమలు చేయాలి

గరిడేపల్లి : ఎన్నికల హామీలు అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. అర్హులను గుర్తించి ఆసరా పింఛన్ ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా పింఛన్ రూ.6వేలకు పెంచకపోవడం దారుణమన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, చేవ వెంకన్న, బుడిగె రమేష్, పంగ అంజయ్య, గోధుమల ఈశ్వరమ్మ, మెండే లింగయ్య, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

గరిడేపల్లి : మండల పరిధి పొనుగోడు గ్రామంలోని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుటుంబ పెద్దను కోల్పోయిన రెండు కుటుంబాలకు బుధవారం రూ.10వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ జోగు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి జోగు అరవిందరెడ్డి, జోగు రవీందర్‌రెడ్డి, చందా సైదిరెడ్డి, ఏసీరెడ్డి నాగిరెడ్డి, గంట సోమిరెడ్డి, నేలపట్ల రవి, వెంకన్న, పిచ్చయ్య, ఉపేందర్, కార్తీక్, పకీర, సైదులు, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి


మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ

చిలుకూరు: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని జిల్లా మత్స్య శాఖ అధికారి, మండల పరిషత్ ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్ అన్నారు. బుధవారం చిలుకూరులో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటి పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఏపీఓ నిర్మల, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ధర్మయ్యగౌడ్, జీపీ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : హుజూర్ నగర్ టౌన్–2 ఫీడర్ పరిధిలో విద్యుత్ లైనుకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను గురువారం తొలగించనున్నట్లు విద్యుత్ ఏఈ రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో పట్టణంలోని మిర్యాలగూడ రోడ్, సీతారాం నగర్, చింతల బజార్ ఏరియాలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం


చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

మఠంపల్లి: వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన గరిడేపల్లి మండలం కట్టవారిగూడేనికి చెందిన ముత్తినేని వీరయ్యవర్మను హైదరాబాద్‌లో కలిసి సన్మానించినట్లు మఠంపల్లి మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ నాయకులు తెలిపారు. వికలాంగులకు సంక్షేమ పథకాలు అందేలా కృషిచేయాలని వీరయ్యవర్మను కోరినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రవినాయక్, భాస్కర్‌నాయక్, సైదానాయక్, సుధాకర్‌నాయక్ ఉన్నారు.

గోరింటాకు సంబరాలు


గోరింటాకు పెట్టుకుంటున్న మహిళలు

మఠంపల్లి: ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఆషాఢ మాసం గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా వాసవీ కన్యకా పరమేశ్వరీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు శ్రీవాసవీ సేవా సంఘం కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కుక్కడపు సంధ్యారాణి, ఉపాధ్యక్షురాలిగా చీదెళ్లస్వాతి, ప్రధాన కార్యదర్శిగా వంగవేటిభూలక్ష్మి, కోశాధికారిగా శ్యామల, సెక్రటరీగా పద్మావతిని ఎన్నుకున్నారు.

రోడ్డంతా గుంతలమయం

- అధ్వానంగా దోరకుంట– నెమలిపురి రహదారి
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- నూతన రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని దోరకుంట –నెమలిపురి రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాపుగల్లు, దోరకుంట శివారులోని గుట్టల నుంచి మట్టిని భారీ వాహనాల్లో నిత్యం తరలిస్తుండడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా నెమలిపురి నుంచి కాపుగల్లుకు వెళ్లే రోడ్డు కూడా ధ్వంసమైంది.

వాహనాల తాకిడికి..

దోరకుంట నుంచి పులిచింతల అవాసగ్రామమైన నెమలిపురి వరకు గల ఒకటిన్నర కిలో మీటర్ల దూరంవరకు, ఆ గ్రామం నుంచి కాపుగల్లు వరకు గల ఆరు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు ఈ మట్టి వాహనాల తాకిడికి పూర్తిగా దెబ్బతిన్నది. ఆయా గ్రామాల శివారులోని గుట్టల నుంచి మట్టిమాఫియాతో పాటు ఖమ్మం– కోదాడ రహదారి పనులకు వినియోగిస్తున్నారని తెలిసింది. పలుమార్లు


ధ్వంసమైన దోరకుంట నుంచి నెమలిపురి వెళ్లే రోడ్డు

మట్టి ట్రాక్టర్‌లు, టిప్పర్‌లను ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకున్న సమయంలో రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని తెలిపి వేయకుండా వెళ్లారని గ్రామస్తులు తెలిపారు. ఆ రోడ్డుపై వాహనదారులు ప్రయాణించాలంటే ఎక్కడ ఏ గుంత ఉందోనని,


నెమలిపురి నుంచి కాపుగల్లు వెళ్లే రోడ్డు ఇలా..

తేలిన కంకర రాళ్లతో బండి అదుపుతప్పి ఎక్కడ కిందపడతామోనని వాహనదారులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన రోడ్డు నిర్మించేందుకు కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



దోరకుంట నుంచి నెమలిపురికి వెళ్లే రోడ్డు గుంతలమంగా మారింది. ఈ రహదారిపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి నూతన బీటీరోడ్డును నిర్మించాలి

– వనపర్తి ఉపేందర్‌రావు, దోరకుంట

ప్రతిపాదనలు పంపించాం



దోరకుంట నెమలిపురి, అక్కడి నుంచి కాపుగల్లు వరకు నూతన రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాము. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.

– జివ్వాజి రాము, పీఆర్ ఏఈ, కోదాడ

మాదక ద్రవ్యాల నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలి

- కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడరూరల్ : విద్యా సంస్థల్లో గంజాయి, మాదక ద్రవ్యాల నివారణకు కమిటీలను ఏర్పాటు చేయాలని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుధవారం కోదాడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో మాదక ద్రవ్యాలను పూర్తిగా నివారించడానికి ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో ఓ కళాశాల, పాఠశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు తరగతి గదిలో మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే దుష్పరిణామాలను వివరించాలని దీనిపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని కోరారు. గంజాయి వంటి మత్తుపదార్థాలకు ఎవరైనా అలవాటు పడినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో సీఐలు రాము, రజితారెడ్డి, ప్రిన్సిపాల్స్ ఉన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ : విద్యార్థులు సైబర్ మోసాలకు గురికావద్దని సీఐ చరమందరాజు సూచించారు. బుధవారం హుజూర్‌గనగర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ , ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని చెప్పారు. సైబర్ మోసాలపై టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని అన్నారు. సమావేశంలో ఎస్ఐ ముత్తయ్య, ఏఎస్ఐ రమేష్, కరస్పాండెంట్ పస్య శ్రీనివాసు రెడ్డి, సిబ్బంది నాగరాజు, హోంగార్డ్ గోపయ్య, యల్లయ్య, గోపి, కృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

హుజూర్‌నగర్ : గ్రామాల్లో విష జ్వరాలను నివారించడంతో పాటు వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బూరుగడ్డలో విషజ్వరాల బారిన పడిన వారిని పరామర్శించి మాట్లాడారు. పంచాయతీల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించిన దాఖలాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు మెరుగైన వైద్యశిబిరం ఏర్పాటు చేసి వారిని రక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, చింతకాయల కనకయ్య, లింగయ్య, గోవింద్, మట్టపల్లి, నర్సింహ, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

అతిసారను అదుపులోకి తేవాలి

మఠంపల్లి: మండలంలోని రఘునాథపాలెంలో అతిసారను అదుపు చేయాలని మాజీ ఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చింతల వెంకటనారాయణ కోరారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం గ్రామానికి చెందిన జానకిరామిరెడ్డి విరేచనాలతో మృతిచెందడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వారు కోరారు.


బూరుగడ్డలో జ్వరపీడితులను పరామర్శిస్తున్న సీపీఐ నాయకులు

నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే సామాజిక తనిఖీ

- డీఆర్‌డీఓ మధుసూదనరాజు

పాలకవీడు: ఉపాధిహామీ పథకం నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఓ మధుసూదనరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన పాలకవీడులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలు నివారించి పనులు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వహిస్తోందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా కూలీలకు పనులు కల్పించాలన్నారు. సామాజిక తనిఖీతో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందన్నారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ, ఉపాధిహామీ పనులకు వేర్వేరుగా రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ఒక్కో గ్రామపంచాయతీల్లో 40 నుంచి 60 సమస్యలు ఆయా రీసోర్స్ పర్సన్స్ సభకు వినిపించారు. మండలంలో 2023 ఏప్రిల్ నెల నుంచి 2024 మార్చి నెల వరకు 22 గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పనుల ద్వారా రూ.2,61,83,612లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీనిపై జిల్లా రీసోర్స్, వీఆర్‌పీల బృందం అన్ని గ్రామాల్లో తనిఖీలు పూర్తిచేసి నివేదికలు తయారు చేశారన్నారు. ఇందులో కూలీలకు రూ. 2,45,26,031లు, మెటీరియల్‌కు రూ. 16,57,581లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామపంచాయతీల వారీగా తనిఖీ బృందం నివేదికలు చదివి వినిపించారు. హరితహారం కింద నాటిన మొక్కలు మండలంలో యాభైశాతం వరకు మాత్రమే బతికి ఉండడం, మస్టర్లలో సంతకాలు లేకపోవడం, డిమాండ్ లేకుండానే పనుల నిర్వహణ, జాబ్‌కార్డులు అప్‌గ్రేడ్ చేయకపోవడం, చేసిన పనుల్లో వ్యత్యాసం, రికార్డుల నిర్వహణ, మెజర్మెంట్‌లలో తేడాలు, పనిచేయనివారి పేర్లు నమోదు వంటి లోపాలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో సంబంధిత బాధ్యులకు రూ.1,37,499లు జరిమానాలు విధించగా, రూ. 2,01,717లు రికవరీకి ఆదేశించారు. సంబంధిత కార్యదర్శులు, టీఏ, ఎఫ్ఏ, ఏపీఓ, ఎంపీడీఓలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో ఏపీడీ సీతఈఓ సిరీష, జిల్లా విజిలెన్స్ అధికారి లింగారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, ఎస్‌టీఎం నరేందర్, డీఆర్‌పీలు, వీఆర్‌పీలు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.



నివేదికలు పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ మధుసూదనరాజు, ఏపీడీ శిరీష

కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక, రైతు, ఐక్య వేదిక సంఘాల పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దారు సైదులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని, కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, మధ్యాహ్న భోజనం, ఐకేపీ, వైద్య, ఆరోగ్య రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరినీ గుర్తించి లేబర్ చట్టాలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు అధ్యక్షులు శంభిరెడ్డి, మీరా, నగేష్, మల్లేష్, భాస్కర్, సైదులు, మనోజ్, రత్నానాయక్ తదితరులున్నారు.

కార్మికుల హక్కులను పరిరక్షించాలి

మునగాల: కార్మికుల హక్కులను పరిరక్షించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు నష్టం చేకూర్చే ఈ లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాకు రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, మండవ వెంకటాద్రి మద్దతు తెలపగా సీఐటీయూ నాయకులు కిన్నెర వెంకన్న, వాణి, అనిత, వనజ, బి.మంగమ్మ, జి.ధనమ్మ, ఎస్.లింగమ్మ, ఉమారాణి, సామ్రాజ్యం, చిన్న సైదులు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, గుర్వమ్మ తదితరులు పాల్గొన్నారు.



మునగాల : తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

కార్మికుల హక్కులను కాపాడాలి

హుజూర్‌నగర్ : కార్మికుల హక్కులను కాపాడాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. బుధవారం సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.వేణు, పి వెంకన్న, సభ్యులు జి.వెంకన్న, శ్రీనివాస్, అంజయ్య, అశోక్, వీరస్వామి, శ్యామ్, సతీష్, నాగేశ్వరరావు, మల్లేష్, నాగరాజు, ప్రసాదు, గోపి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కార్మిక చట్టాలను కాపాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం హుజూర్ నగర్‌లో తహసీల్దార్ నాగార్జునరెడ్డి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శీను, వెంకటి, సీతయ్య, సత్యం, రవన్న, లక్ష్మీనరసయ్య, సత్యం, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలు ఉధృతం చేయాలి

మఠంపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాలను ఉధృతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలంశ్రీను పిలుపునిచ్చారు. బుధవారం మఠంపల్లి తహసీల్దార్ కార్యాలయలం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు మొగ్గుచూపుతూ కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తున్నదని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాలోతుబాలునాయక్, సయ్యద్‌నర్‌మియా, రవి, మైసయ్య, లింగమ్మ, సంతోషి, బాల్‌రెడ్డి, సుజాత, ప్రసాదు,శాంతాకుమారి, లచ్యా, జానీబాషా, దేవదానం, బాలశౌరి, కిట్టయ్య,సైదా, నాగలక్ష్మి, వినోదు తదితరులు పాల్గొన్నారు.


నేరేడుచర్ల : తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

నడిగూడెం: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం తహసీల్దార్ హేమామాలినికి వినత్రిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వల్లెపు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ల ఉపేందర్, నాయకులు గుంజమురళి, దేవరంగుల ఎల్లయ్య, వల్లెపు కోటేష్, ఉప్పతల శ్రీను, రాము, రాజశేఖర్, శ్రీకాంత్, రంగయ్య పాల్గొన్నారు.

తొలితరం న్యాయవాది నర్సింహారెడ్డి మృతి


నర్సింహారెడ్డి (ఫైల్)

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన తొలితరం న్యాయవాది గాయం నర్సింహారెడ్డి అలియాస్ జీఎస్ రెడ్డి (89) మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. స్థానిక కోర్టులో ఆయన రెండవ తరం న్యాయవాది. ఆయన తండ్రి సీతారాంరెడ్డి తొలి తరం న్యాయవాదిగా సుదీర్ఘ కాలం న్యాయవాద వృత్తిలో కొనసాగారు. ఒకే సమయంలో కాకపోయినా సుదీర్ఘ కాలం తండ్రి, కొడుకులు ఈ కోర్టులో న్యాయవాద వృత్తిలో కొనసాగారు. వీరి స్వగ్రామం హుజూర్‌నగర్ పాత తాలూకా ప్రస్తుతం మేళ్లచెరువు మండలంలోని రేవూరు గ్రామం. జీఎస్ రెడ్డికి ముగ్గురు కుమారులు. జీఎస్‌రెడ్డి అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం సికింద్రాబాద్‌లో జరుగనున్నాయి. జీఎస్‌రెడ్డి మృతికి హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావుతో పాటు పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు.

మునగాలలో వసతిగృహాల ఆకస్మిక తనిఖీ

మునగాల: మండలంలోని పలు ప్రభుత్వ వసతిగృహాలను బుధవారం తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించారు. ఆయా వసతిగృహాల్లో సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ బాలుర, బాలికల వసతిగృహాల వార్డెన్లు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి, కేజీబీవీ ఎస్ఓ సునీతారాణి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, ఆయా వసతిగృహాల సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

నేరేడుచర్ల : ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని బీసీ వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట ఇంచార్జి మేనేజర్ వీరారెడ్డి, వార్డు ఆఫీసరు, హాస్టల్ వార్డెన్ తదితరులున్నారు.


మునగాల : ఆదర్శపాఠశాల వసతిగృహంలో తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

చిలుకూరు: ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం చిలుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్‌లో వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బలహీనమైన బలంతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఇకనైనా కళ్లు తెరిచి రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని పెంచుకొవాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు.సమావేశంలో నాయకులు దొడ్డా నారాయణరావు, మండవ వెంకటేశ్వర్లు, కొండా కోటయ్య, సాహెబ్ అలీ రెమిడాల రాజు, చేపూరి కొండలు, దొడ్డా వెంకటయ్య, రామిరెడ్డి, చిలువేరు అంజనేయులు, కాంపాంటి వెంకటయ్య, మట్టయ్య, దొడ్డా నాగేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గన్నా చంద్రశేఖర్

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతం

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాపమ్మ, జయమ్మ తదితరులున్నారు.


గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

నేడు చౌటపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు

మఠంపల్లి: మండలంలోని చౌటపల్లిలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి తెలిపారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులకు డైరీలు పంపిణీ

చిలుకూరు: మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బుధవారం మిజోరాం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ముత్తు వేముల, ఆయన మిత్ర బృందం డైరీలు పంపిణీ చేశారు. అనంతరం దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మునగాల: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. బుధవారం రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.శ్రీశైలం పర్యవేక్షణలో తాడువాయి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్, జ్వరపీడితుల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.వైష్ణవి, సిబ్బంది శారద, శ్రీనివాస్, స్వాతి ఉన్నారు.

హుజూర్‌నగర్ పీఏసీఎస్ చైర్మన్‌గా జక్కుల నరేందర్

హుజూర్‌నగర్ : హుజూర్‌గనర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా జక్కుల నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో సంఘ అధ్యక్ష ఎన్నికను జిల్లా సహకార అధికారి పద్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికకు జక్కుల నరేందర్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార అధికారి ప్రకటించారు. అనంతరం ఆయనను శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పద్మజ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అంజయ్య, ఆడిటర్ అంబేద్కర్, సంఘ ఉపాధ్యక్షుడు కంచర్ల మధుసూదన్ రెడ్డి, సీఈఓ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు మల్లీశ్వరి, మల్లమ్మ, లక్ష్మి, పద్మ, శ్యాంసుందర్, శ్రీను, కె.శ్రీను, రాయల వెంకటేశ్వర్లు, బ్రహ్మం, లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో చైర్మన్‌గా ఎన్నికైన జక్కుల నరేందర్‌ను సన్మానిస్తున్న డైరెక్టర్లు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్

చిలుకూరు: సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.శ్యామ్‌సుందర్ అన్నారు. బుధవారం చిలుకూరు మండలంలోని ఆచార్యుల గూడెం గ్రామంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చట్టాలపై అవగాహన ఉంటే ఉద్దేశ పూర్వకంగా తప్పు చేయరని అన్నారు. గృహహింస నుంచి మహిళలను రక్షించే చట్టాలు, మహిళ రక్షణకు చేసిన చట్టాలను ఆయన వివరించారు. కోదాడ బార్ అసోసియోషన్ ఉపాధ్యక్షుడు గట్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తహసీల్దార్ ధృవకుమార్, ఎస్ఐ సురభి రాంబాబు, బార్ అసోసియోషన్ కార్యదర్శి చింతకుంట రామిరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి సిద్దార్థ, గ్రామ కార్యదర్శి రామారావు, న్యాయ వాదులు వెంకటేశ్వర్లు, మురళీ, జానిపాషా, హేమలత, శరత్, హుస్సేన్, దొడ్డా శ్రీధర్, వెంకటాచలం, లీగల్ సెల్ సభ్యులు అనిత, గ్రామ పెద్దలు బండ్ల కోటయ్య, కొవ్వూరి వెంకటేశ్వర్లు, నర్సిరెడి, నాగరాజు, వీరారెడ్డి, శ్రీను, రామయ్య, యలమందయ్య, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి శ్యామ్‌సుందర్